


### ప్రతి అర్జీని సకాలంలో

# పరిష్కరించాలి

- అధికారులను ఆదేశించిన జాయింట్ కలెక్టర్ కార్తీక్
- ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 227 అర్జీలు






**నెల్లూరు,డిసెంబర్ 30,(నవభూమి)::** ప్రజాసమస్యల పరిష్కార వేదిక అర్జీలపై సత్వరమే స్పందించి ప్రతి అర్జీని సకాలంలో పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ కె కార్తీక్ అధికారులను ఆదేశించారు.సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో జాయింట్ కలెక్టర్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు.జేసీతో పాటు డిఆర్వో ఉదయభాస్కర్‌రావు,జిల్లా పరిషత్ సీఈవో విద్యారమ,జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్ రెడ్డి, డ్వామా పీడీ గంగాభవాని ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ వివిధ సమస్యలపై ప్రజలు అందించిన అర్జీలను నిర్దిష్ట గడువులోగా పరిశీలించి పరిష్కరించేందుకు ఆయాశాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి అర్జీ పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. జిల్లాలో రెవెన్యూ అంశాలకు సంబంధించి అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని వాటిని పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక శ్రద్ధపెట్టాలన్నారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 227 అర్జీలను ప్రజలు అందజేశారు.వీటిలో ఎక్కువగా రెవెన్యూశాఖకు సంబంధించి 116, మున్సిపల్‌శాఖకు సంబంధించి 25, సర్వేకు 22, పంచాయతీరాజ్‌శాఖకు 15, పోలీస్ శాఖకు సంబంధించి 10 అర్జీలు అందాయి. ఈ అర్జీలపై సానుకూలంగా స్పందించిన జాయింట్ కలెక్టర్ నిర్దిష్ట గడువులోగా అర్జీలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ నాగరాజా కుమారి,జిల్లావ్యవసాయ అధికారి సత్యవాణి,డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, డిటిసి చందర్,ఏపీ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసులు,గృహనిర్మాణశాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ వేణుగోపాల్,సమగ్ర శిక్ష ఏపీసి వెంకటసుబ్బయ్య, డిఇఓ బాలాజీ రావు,డిడి సోషల్ వెల్ఫేర్ శోభారాణి,తదితరులు పాల్గొన్నారు.




# క్రీడా పోటీలు ప్రారంభం

### తహశీల్దార్ కార్యాలయం సహ

# చట్టం బోర్డు మార్పు

- ఫైల్ మాయం కావడంపై ప్రజల్లో చర్చ: నవభూమి వార్తకు స్పందన



సమాచార హక్కు చట్టం-2005

| | | |
|---|---|---|
| ప్రజా సమాచార అధికారి | : | శ్రీమతి పి. నాగ పద్మ లక్ష్మి, డిప్యూటీ తహశీల్దారు, కొత్తపేట సెల్ నెం.9502109111 |
| సహాయ ప్రజా సమాచార అధికారి | : | శ్రీమతి డి. భవాని, సీనియర్ సహాయకురాలు, తహశీల్దారు వారి కార్యాలయం, కొత్తపేట సెల్ నెం.9966974998 |
| అప్పిలేట్ అధికారి | : | శ్రీ పి. శ్రీకర్, B.Tech. (HONS), శ్రీ రెవిన్యూ డివిజనల్ అధికారి, కొత్తపేట. సెల్ నెం.9154983101 |

**కొత్తపేట,డిసెంబర్ 30(నవభూమి విలేకరి ):** తహశీల్దార్ కార్యాలయంలో సహా చట్టానికి తూట్లు, ఫైళ్ళు మాయమై పోతున్న వైనం శీర్షికను నవభూమి ప్రచురించిన వార్తకు అధికారులు స్పందించారు. తహశీల్దార్ కార్యాలయంలో సహ చట్టం బోర్డు మార్చి కొత్తది ఏర్పాటు చేశారు. ఇదిలా వుండగా ఆ కార్యాలయంలో ఫైల్ మాయం అయ్యిందా అనే అంశంపై ప్రజల్లో జోరుగా చర్చ జరుగుతోంది. సమాచార హక్కు చట్టం కార్యకర్త, సీనియర్ జర్నలిస్టు ఎం.నీలకంఠం గత ప్రభుత్వ హయాంలో మండలంలో ఇళ్ళ స్థలాలు కోసం భూముల కొనుగోళ్లులో జరిగిన అవకతవకలపై అప్పటి ఆర్డీవో ముక్కంటికి ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదును ఆర్డీవో ముక్కంటి తహశీల్దార్ కార్యాలయానికి పంపించారు. అయితే ఆర్డీవో సంతకం చేసి పంపిన ఆ ఫిర్యాదు కనిపించడం లేదని తహశీల్దార్ కార్యాలయం అధికారులు సమాచారం ఇచ్చారు. బదిలీలు, ఎన్నికలు నేపథ్యంలో ఆ ఫిర్యాదు కనిపించడంలేదని అధికారులు అంటుండగా, అదేమైనా గుండు సూది కాదుకదా కనిపించకుండా పోవడానికి అని నీలకంఠం ప్రశ్నిస్తున్నారు. ఆర్డీవో సంతకం చేసిన ఫిర్యాదు కనిపించడం లేదంటే, దానిని ఉద్దేశ పూర్వకంగానే మాయం చేసి ఉంటారని ఆయన అనుమానిస్తున్నారు. ఫైల్ కనిపించకుండా పోతే పోలీస్ స్టేషన్ లో కంప్లైంట్ ఎందుకు ఇవ్వలేదని నీలకంఠం ప్రశ్నిస్తున్నారు. ఆర్డీవో కార్యాలయానికి కూతవేటు దూరంలోని తహశీల్దార్ కార్యాలయంలో ఆర్డీవో సంతకం చేసిన ఫైలు కనిపించకుండా పోయిందంటే అధికారులు ఎంత బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారో, ఉన్నతాధికారుల పర్యవేక్షణ ఏ మేరకు ఉందో తెలుస్తుందన్నారు. ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసి, అక్కడ న్యాయం జరగకపోతే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని ఆయన తెలిపారు.



# ఆపదలో ఉన్న చేనేత కులస్తులను ఆదుకోవడమే "ఆంధ్రప్రదేశ్ పద్మశాలి యువసేన"లక్ష్యం


2

## ఇక పోలీస్ నిఘా నీడలో పుల్లలచెరువు మండలం



**పుల్లలచెరువు నవభూమి డిశేంబర్ 30** పుల్లలచెరువు మండల వ్యాప్తంగా నిత్యం జరిగే వివిధ రకాల ప్రజల కార్యకలాపాలపై పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి నిలిపింది. పుల్లలచెరువు ఎస్ఐ సంపత్ కుమార్ నేతృత్వంలో మండలంలోని ప్రధాన గ్రామంలో 45. సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు సోమవారం పుల్లలచెరువు పోలీస్ స్టేషన్లో మార్కాపురం డిఎస్పి. యు నాగరాజు. సీసీ కెమెరాల పర్యవేక్షణను ప్రారంభించారు.

## వాడపల్లి వేంకటేశ్వరస్వామి దేవస్థానం నూతన కేలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే సత్యానందరావు



**రావులపాలెం డిసేంబర్ 30(నవభూమి విలేఖరి):**కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి చెందిన వాడపల్లి వెంకటేశ్వరస్వామి దేవస్థానం 2025 కొత్త సంవత్సరం కేలండర్ ను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సోమవారం రావులపాలెం క్యాంపు కార్యాలయం వద్ద ఆవిష్కరించారు. ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం చక్రధరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సత్యానందరావు మాట్లాడుతూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఏడాది అంతా వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు అందరిపైనా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ,కె వి సత్యనారాయణరెడ్డి,కరుటూరి నరసింహారావు,ముదునూరి వెంకటరాజు,కాయల జగన్నాధం కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రవీణ్‌సాయి మృతికి అనంత సంతాపం

### నివాళి అర్పించిన అనంత వెంకటరామిరెడ్డి

### కుటుంబ సభ్యులకు మనోధైర్యం

**అనంతపురము, డిసేంబర్30 నవభూమి** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి అనంతపురం జిల్లా సోషల్ మీడియా మాజీ కన్వీనర్ ప్రవీణ్‌సాయి విట్టల్ మరణంపై వైసీపీ అనంతపురము జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మృతి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటు అని తెలిపారు. ఆదివారం రాత్రి గుండెపోటుతో ప్రవీణ్ సాయి మరణించగా సోమవారం ఉదయం శారదానగర్‌లో ఆయన పార్థివదేహానికి అనంత వెంకటరామిరెడ్డి పూలమాల వేసి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. వైసీపీ ఆవిర్భావం నుంచి ప్రవీణ్ సాయి సోషల్ మీడియాలో ఎంతో చురుగ్గా పని చేశారని అనంత తెలిపారు. ఆయన హఠాన్మరణాన్ని నమ్మలేకపోతున్నానని పేర్కొన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఓ మంచి నాయకుడిని కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.



### ఆపదలో ఉన్న చేనేత కులస్తులను ఆదుకోవడమే

## “ఆంధ్రప్రదేశ్ పద్మశాలి యువసేన”లక్ష్యం

- ఆపదలో సుధీర్‌ని ఆపద్బాంధవులుగా ఆదుకున్న ఆంధ్రప్రదేశ్ పద్మశాలి యువసేన సభ్యులు
- సుధీర్‌కి లక్ష రూపాయలు అందజేసిన ఆంధ్రప్రదేశ్ పద్మశాలి యువసేన సభ్యులు
- ఆంధ్రప్రదేశ్ పద్మశాలి యువసేన రాష్ట్ర ప్రతినిధి రమేష్

**ఇందుకూరుపేట,డిసేంబర్ 30,(నవభూమి) ::**చేనేత కులస్తులలో ఆపదలో ఉన్న వారిని గుర్తించి.. వారిని ఆదుకోవడమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ పద్మశాలి యువసేన ముందుంటుందని ఆంధ్రప్రదేశ్ పద్మశాలి యువసేన రాష్ట్ర ప్రతినిధి మునగపాటి రమేష్ పేర్కొన్నారు.ఇందుకూరుపేట మండల పరిధిలో నరసాపురం గ్రామంలో నివాసం ఉంటున్న చేనేత కార్మికుడు సుధీర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు.ఆసుపత్రికి వెళ్లి వైద్యం చేయించుకోవడానికి సోమతలేక సుదీర్ ఇబ్బంది పడుతున్నాడు.ఈ విషయం తెలుసుకున్న ఆంధ్రప్రదేశ్ పద్మశాలి యువసేన సభ్యులు అందరూ కలిసి.. రోడ్డు ప్రమాదంలో గాయపడిన సుదీర్ ను పరామర్శించి.. మేమున్నాము నీకు తోడుగా అంటూ.. లక్ష రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.లక్ష రూపాయలు ఆర్థిక సహాయం చేసిన ఆంధ్రప్రదేశ్ పద్మశాలి యువసేన సభ్యులందరికీ పేరుపేరునా సుధీర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ పద్మశాలి యువసేన రాష్ట్ర ప్రతినిధి మునగపాటి రమేష్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో చేనేత కార్మికుడు సుధీర్ ఎడమ కాలుకు పెద్ద గాయం అవడంతో నడవలేని పరిస్థితిలో సుధీర్ జీవనం సాగిస్తున్నాడని.. కనీసం వైద్యానికి కూడా స్వామిత లేక సుధీర్ ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడని.. ఈ విషయం ఆంధ్రప్రదేశ్ పద్మశాలి సభ్యుల దృష్టికి వచ్చిందన్నారు.తెలిసిన వెంటనే ఆంధ్రప్రదేశ్ పద్మశాలి యువసేన సభ్యులందరూ కలిసి.. సుధీర్ ని పరామర్శించి .. లక్ష రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశామన్నారు.సుధీర్ కి ఆర్థిక సహాయం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.రాబోయే రోజుల్లో మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి ఆంధ్రప్రదేశ్ పద్మశాలి యువసేన ముందుంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ పద్మశాలి యువసేన రాష్ట్ర ప్రతినిధి వంశీ,జిల్లా సభ్యులు తుమ్మంచర్ల వాసు,దయాకర్, పురంధర్,గోలి మదన్,కుప్పర్తి హరినాథ్, చింతలపూడి పెంచలయ్య,బుద్ధవరపు బాలాజీ,కె వి శేషయ్య,గండికోటి వంశీ,పాల అశోక్,సోమ గోపాల్,ఆంధ్రప్రదేశ్ పద్మశాలి యువసేనసభ్యులు, పాల్గొన్నారు.





### గోపన్నపాలెంలో మిల్లుబాబు యువసేన ఆధ్వర్యంలో

## క్రీడా పోటీలు ప్రారంభం

- క్రీడాకారులతోకలిసి బ్యాటింగ్‌చేసిన టిడిపి నేత



**దెందులూరు డిసేంబర్ 30 నవభూమి.** యువత చదువుతోపాటు క్రీడలు కూడా తప్పనిసరిగా ప్రాధాన్యత ఇవ్వాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత దెందులూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు. నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు మోతుకూరి నాని బాబు. దెందులూరు నియోజకవర్గం క్లస్టర్ ఇంచార్జ్ గారపాటి కొండయ్య చౌదరి అన్నారు. సోమవారం దెందులూరు మండలం గోపన్నపాలెం గ్రామంలోని శ్రీ సీతారామ ప్రభుత్వ వ్యాయామ విద్య కళాశాల ఆవరణలో మిల్లు బాబు యువసేన ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన దెందులూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి మిల్లుబాబు . గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతా సుబ్బారావు. తెలుగుదేశం పార్టీ నాయకులు మారగాని సత్యనారాయణ. తెలుగు యువత నాయకులు బొర్ర చందు. సాగునీటి వినియోగదారు సంఘం అధ్యక్షులు చమ్మలమూడి రాము. బజారు గణేషు. ఏనుగు కేబుల్ శీను. పూజారి శ్రీనివాసరావు.కొండేటి హనుమంతు.ఆళ్ల బాలాజీ. తదితర టీడీపీ నేతలతో కలిసి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు ఈ సందర్భంగా మిల్లు బాబు స్వయంగా సరదాగా కొద్దిసేపు క్రీడాకారులతో కలిసి క్రికెట్ బ్యాటింగ్ చేశారు









## కోవెలమూడి నారాయణరావుకి ఎమ్మెల్యే పరిటాల సునీత ఘనంగా నివాళులు

### ప్రశాంతి నిలయంలో జరిగిన సంతాప సభలో పాల్గొన్న ఎమ్మెల్యే సునీత

### కోవెలమూడి రవీంద్ర (నాని)కి ప్రగాఢ సానుభూతి తెలిపిన సునీత





**అనంతపురం డిసెంబర్ 30 నవభూమి** శ్రీ సత్యసాయి బాబా సేవా సంస్థల జాతీయ అధ్యక్షులు కోవెలమూడి నారాయణ రావు చిత్రపటానికి రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఘనంగా నివాళులర్పించారు. శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో జరిగిన కోవెలమూడి నారాయణ రావు వైకుంఠ సమారాధన, సంస్మరణ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ముందుగా నారాయణ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నారాయణరావు కుమారుడు టీడీపీ జోనల్ ఇంఛార్జి కోవెలమూడి రవీంద్ర(నాని)ని కలిశారు. ఆయనకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. శ్రీ సత్యసాయి బాబా సేవా సంస్థల జాతీయ అధ్యక్షుడిగా ఆయన విశేష సేవలందించారన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత కోరుకున్నారు....

## వికలాంగుల సంఘం అధ్యక్షుడు సుధాలక్ష్మి నారాయణ మృతి

**ఉప్పలగుప్తం (నవభూమి )** వికలాంగుల సంఘం అధ్యక్షుడు సుధా లక్ష్మి నారాయణ మృతి పట్ల వికలాంగుల సంఘం నాయకులు నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వికలాంగులకు,పీడిత ప్రజలకు ఆయన చేచిన్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా వికలాంగుల విభాగం నుండి రాజుగారు,జనిపెళ్ళ సంపత్ కుమార్, చెట్ల విద్యాసాగర్,మట్టపర్తి వెంకటేశ్వరరావు,చప్పిడి బుజ్జి,అమలాపురం సంఘం నుండి నెల్లి వెంకట్,కోసాన సత్య సుబ్రమణ్యం,నల్ల గుర్రయ్య నాయుడు, తదితరులు పాల్గొన్నారు.



### అసత్యాలు మాని హామీలు అమలుపై

# దృష్టి సారించండి

- 7 నెలల కూటమి పాలనలో నగర అభిరుద్దికి రూ.7 లు అయినా తెచ్చావా
- నగర మేయర్ మహమ్మద్ వసీం, డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య
- బురదచల్లే రాజకీయాలు సహించం
- నగర అభివృద్ధి చేసిన ఘనత వైసీపీ దే





**అనంతపురం బ్యూరో డిసేంబర్ 30 నవభూమి** అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అసత్యాలు మాని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలుపై దృష్టి సారించాలని నగర మేయర్ మహమ్మద్ వసీం సూచించారు. తన కార్యాలయంలో మేయర్ మహమ్మద్ వసీం డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య,మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైఫుల్లా బేగ్,ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షులు నరసింహులు లతో కలసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా మేయర్ వసీం, డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య లు మాట్లాడుతూ కూటమి నేతలు ఎన్నికల సమయంలో ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేదన్నారు. ఎన్నికల ముందు విద్యుత్ చార్జీల పెంచము,పెంచము,పెంచము అని చెప్పిన చంద్రబాబు నాయుడు అధికారంలోకి రాగానే రూ.15 వేల కోట్ల విద్యుత్ భారాన్ని ప్రజలపై మోపారన్నారు సూపర్ సిక్స్ హామీలు పట్టించుకోలేదన్నారు. కూటమి నేతలు హామీలను ఆములు చేయాలని ప్రశ్నిస్తే దాడులు దౌర్జన్యాలు కక్ష సాధింపులు చేస్తున్నారని విమర్శించారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలపై వైసీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు ర్యాలీ,విద్యుత్ చార్జీల పెంపుపై పోరుబాట కు పెద్ద ఎత్తున ప్రజలు హాజరై విజయవంతం చేస్తే చూసి ఓర్వలేక స్థానిక ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ జనాలు లేరనిమాట్లాడారన్నారు. అంతేకాకుండా స్థానిక ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రజల వద్దకు వెళ్లి వైసీపీ పాలనలో అభివృద్ధి జరగలేదని మాట్లాడుతున్నారని మీరు వెళ్తున్న రోడ్లు మీరు చూస్తున్న కాలువలు అభిరుద్ది చేసింది వైసీపీ హయాంలోనే అన్న విషయం ప్రజలందరికీ తెలుసునని మీరు చెప్పే ఆసత్యాలు ప్రజలు నమ్మరని గుర్తుంచుకోవాలన్నారు. నగర అభివృద్ధి చేసిన ఘనత వైసీపీదే అని అప్పటి ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో రూ.1045 కోట్ల అభివృద్ధి కార్యక్రమాలు ఐదేళ్ల పాలనలో జరిగాయన్నారు. స్థానిక ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ నాలుగు గోడల మధ్య ఒకలా,మీడియా ఎదుట మరోలా మాట్లాడుతున్నారని కౌన్సిల్ సమావేశంలో డంప్ యార్డ్ బయో మైనింగ్ బిల్లులు చెల్లించాలని సూచించారని,మీడియా వద్దకు వెళ్లి బయో మైనింగ్ లో అవినీతి జరిగిందని మాట్లాడుతున్నారని పూర్తి విచారణ జరిపించిన తర్వాతేనే బిల్లులు చెల్లిస్తామని రెండు సార్లు జరిగిన కౌన్సిల్ సమావేశంలో తాను చెప్పానని స్పష్టం చేశారు. అదే విధంగా వైసీపీ నేతల ఒత్తిడి తోనే కమిషనర్ సెలవుపై వెళ్లారని ఎమ్మెల్యే మాట్లాడటం సరికదాని ఎవరు ఫోన్లు చేసి బెదిరిస్తే కమిషనర్ సెలవుపై.వెళ్లారో అందరికీ తెలుసునన్నారు. పారిశుద్యంపై వాట్సాప్ మెసేజ్ కు స్పందించి శుభ్రం చేయించానని ఎమ్మెల్యే ప్రచారం చేసుకున్నారని,తమ పాలకవర్గం రెండేళ్ల క్రితమే ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన వాట్సాప్ నెంబర్ ద్వారా ప్రతి రోజు 10,15 సమస్యలు పరిష్కరిస్తున్నామని మని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో డంప్ యార్డ్ తరలింపు,ప్రోటాక్షన్ వాల్ నిర్మాణం,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు హామీలు ఏమయ్యాయని,ప్రతిసారి ముఖ్యమంత్రి ని కలిశాను,మంత్రులను కలిశాను అని చెపుతున్నారు తప్పా నిధులు ఎంత తెచ్చారో ప్రజలకు చెప్పితే బాగుంటుంది అని హితవు పలికారు. మీరు చేసే అభిరుద్దికి తమ పాలకవర్గం కూడా సహకరిస్తుందన్నారు. 7 నెలల కుటమి పాలనలో నగర అభిరుద్దికి రూ. 7 లు కూడా తీసుకురాలేక పోయారని విమర్శించారు. పదే పదే గత పాలనలో అవినీతి జరిగిందని స్థానిక ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతున్నారని మీ ప్రభుత్వమే అధికారంలో ఉందని,మీరు లెటర్లు ఇచ్చి తెచ్చుకున్న అధికారులే విధులలో ఉన్నారని ,చేతనైతే విచారణ జరిపించాలని,బురదచల్లే రాజకీయాలు చేస్తే సహించమని ఆయన స్పష్టం చేశారు. మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైఫుల్లా బేగ్ మాట్లాడుతూ వైసీపీ పాలనలో క్యాలెండర్ రూపొందించి ప్రతి ఇంటికి సంక్షేమం అందించి ప్రతి కుటుంబం సంతోషంగా ఉంచారన్నారు. 7 నెలల పాలనలో పింఛన్లు తప్పా ఆ ఒక్క సంక్షేమ పథకం అందక ప్రజలంతా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అదే విధంగా వైసీపీ పాలనలో అనంత వెంకటరామిరెడ్డి సారథ్యంలో నగరంలో 67 కి.మీ లు బీటీ,సిమెంట్ రోడ్లు వేశారని నిజమో కాదో రికార్డు లు తెప్పించుకుని చూడాలన్నారు.. ఈ సమావేశంలో కార్పొరేటర్లు సాకే చంద్రలేఖ, సోనీ రమణ , ఇసాక్ , శ్రీనివాసులు, రాజేశ్వరి,అనిల్ కుమార్ రెడ్డి, కమల్ భూషణ్ నాయకులు జావిద్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం దెందులూరు

**దెందులూరు డిసేంబర్ 30. నవభూమి** దెందులూరు గారపాటి హైమావతి దేవి ఉన్నత పాఠశాల లో 1996 లో పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం సోమవారం జరిగింది. పిల్లెం శ్యామ్ తంబి కృష్ణాజి .ఇతర విద్యార్థులు సమ్మేళనం పరిచయ కార్యక్రమం నిర్వహించారు. తాము విద్యనభ్యసించిన పాఠశాలకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు అనంతరం ఉపాధ్యాయులు గుల్ల ప్రసాద్ జి సాంబశివరాలను శాలువాదండలతో సత్కరించారు గ్రూప్ ఫోటో దిగి సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు అనంతరంవీడ్కోలు పలికారు. తొలుత విద్యార్థి నాయకులు విల్లన్ శ్యాంతంభి. కృష్ణాజి మాట్లాడుతూ వేలాదిమందికి విద్యాబుద్ధులు నేర్పించిన దాత గారపాటి హైమావతి దేవి విగ్రహాన్ని పాఠశాలలో ఏర్పాటు చేయడం చాలా సంతోషాన్ని కలిగించిందన్నారు. ఇటీవల మృతి చెందిన భారత పూర్వ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ సంతాప సూచికంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం విద్యార్థులు కలిసి ఆత్మీయ విందు నిర్వహించారు



# నూతన సంవత్సర వేడుకలు నిరాడంబరంగా జరుపుకుంటున్నాం

## ఎవరూ పూల బొకేలు, శాలువాలు, స్వీట్లు తీసుకురావద్దు

## రాప్తాడు, ధర్మవరం ప్రజలకు పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ సూచన



**అనంతపురం డిసేంబర్ 30 నవభూమి** 2025 నూతన సంవత్సర వేడుకలు నిరాడంబరంగా జరుపుకుంటున్నట్టు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. రెండు నియోజకవర్గాల ప్రజలు నూతన సంవత్సరం వేళ ఫ్లవర్ బొకేలు, శాలువాలు, స్వీట్ బాక్సుల, కేకులు తీసుకురావద్దని.. వాటి స్థానంలో మొక్కలు, పిల్లలకు అవసరమైన నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ చేయాలని సూచించారు. ఉదయం 9:30గంటల వరకు వెంకటాపురంలో అందుబాటులో ఉంటారని క్యాంప్ కార్యాలయ సిబ్బంది తెలిపారు. 11గంటల తర్వాత ఎమ్మెల్యే సునీత అనంతపురం క్యాంప్ కార్యాలయంలో, పరిటాల శ్రీరామ్ ధర్మవరం పార్టీ కార్యాలయంలో అందుబాటులో ఉంటారని వెల్లడించారు. సాయంత్రం 6గంటల తర్వాత సునీత, శ్రీరామ్ ఇద్దరు ఒక శుభకార్యానికి హాజరవడానికి వెళ్తారని.. దీనిని రెండు నియోజకవర్గాల ప్రజలు గమనించాలని విజ్ఞప్తి చేశారు.

# గోపన్నపాలెంలో నూతన సంవత్సర క్యాలెండర్లు ఆవిష్కరణ

**దెందులూరు . డిసేంబర్ 30 నవభూమి** దెందులూరు మండలం గోపన్న పాలెం గ్రామం మాజీ సర్పంచ్ జనసేన ముఖ్య నాయకులు దెందులూరు మండలం గోపన్నపాలెం గ్రామానికి చెందిన నాయకులు కొండేటి హనుమంతు ఏర్పాటుచేసిన న్యూ ఇయర్ క్యాలెండర్లను గోపన్నపాలెం గ్రామ మాజీ సర్పంచ్. టిడిపి దెందులూరు మండల అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు కూటమి నాయకులు మంగళవారం ఆవిష్కరించారు. గోపన్నపాలెం లోని స్వర్గీయ కొండేటి నాగేశ్వరరావు నివాసంలో స్థానిక జనసేన నాయకుడు కొండేటి హనుమంతు తో కలిపి నివాసంలో క్యాలెండర్లను ఆవిష్కరించి కూటమి నాయకులకు శుభాకాంక్షలు తెలియజేశారు కార్యక్రమంలో ఏనుగు కేబుల్ శ్రీను, పూజారి శ్రీనివాస్ ,బజారు గణేష్ ,ఏనుగు సీతారాములు, చొప్పవరపు జోగులు, కొండేటి శ్రీనివాస్, శ్రీకాంత్ ముప్పాళ్ళ గోపి ఏనుగు హేమ సాగర్ ఉన్నారు.







# అన్ని ప్రాంతాల్లో వీధి దీపాలను ఏర్పాటు చేస్తున్నాం

## కమిషనర్ సూర్య తేజ





**నెల్లూరు,డిసేంబర్ 30,(నవభూమి):**:నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో విద్యుత్ వీధి దీపాలను ఏర్పాటు చేస్తున్నట్లు కమిషనర్ సూర్య తేజ తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికను నెల్లూరు నగర పాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ విభాగం సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించారు.కమిషనర్ సూర్యతేజ పాల్గొని అర్జీదారుల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర వ్యాప్తంగా రోడ్ల మరమ్మతు పనులను వేగవంతం చేస్తున్నామని తెలిపారు. నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని స్థానిక సమస్యలను కమాండ్ కంట్రోల్ విభాగంలో ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ కి ఫోన్ ద్వారా తెలియజేస్తే తక్షణమే స్పందించి ఫిర్యాదును పరిష్కరించేందుకు కృషి చేస్తామని కమిషనర్ సూర్యతేజ తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వివిధ అంశాలపై ప్రజల నుంచి అందుకున్న ఫిర్యాదులు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం అందించాలని, వాటన్నింటికీ నిర్ణీత సమయంలోగా పరిష్కారం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం విలేకరులతో కమిషనర్ మాట్లాడుతూ ఫిర్యాదుదారులు తమ సమస్యలను 94940 18118 నెంబరుకు వాట్సప్ ద్వారా లేదా 0861-2356777 %డ% 0861-2316777 హెల్ప్ లైన్ నెంబర్లకు ఉదయం 6:00 గంటల నుంచి సాయంత్రం 6:00 గంటల లోపు తెలియజేయాలని కోరారు.అందుకున్న ఫిర్యాదులను కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా సంబంధిత అధికారులకు తెలియచేసి తక్షణమే సదరు సమస్యలు పూర్తి స్థాయిలో పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని కమిషనర్ తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ నందన్, ఇంజనీరింగ్ ఎస్.ఈ రామ్ మోహన్ రావు,ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చైతన్య,డి.సి.పి పద్మజ,ఇతర అన్ని విభాగాల అధికారులు,సూపరెంటెండెంట్ లు,సిబ్బంది పాల్గొన్నారు.

# ఒకరోజు ముందుగానే పింఛన్లు పంపిణీ

- ◆ ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి
- ◆ శివ్ నారాయణ్ శర్మ,జిల్లా కలెక్టర్



**అనంతపురం బ్యూరో డిసేంబర్ 30 : నవభూమి** అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి శివ్ నారాయణ్ శర్మ, జిల్లా కలెక్టర్ (ఎఫ్.ఏ.సి) అర్జీలను స్వీకరించారు.జిల్లా కలెక్టర్ (ఎఫ్.ఏ.సి)తో పాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, డిఆర్ఓ ఎ.మాలోల, డిప్యూటీ కలెక్టర్లు తిప్పేనాయక్, ఆనంద్, శిరీష, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 306 అర్జీలను జిల్లా కలెక్టర్ (ఎఫ్.ఏ.సి) స్వీకరించడం జరిగింది.ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో ముందుగా ఇటీవల మరణించిన దివంగత నేత భారత దేశ మాజీ ప్రధాని శ్రీ మన్మోహన్ సింగ్ సంతాపకారకంగా జిల్లా యంత్రాంగం తరపున రెండు నిమిషాల మౌనం పాటించారు. ఈ సందర్భంగా మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం మన దేశానికి తీరని లోటు అని, వారి ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని జిల్లా కలెక్టర్ (ఎఫ్.ఏ.సి) పేర్కొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ (ఎఫ్.ఏ.సి) మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీల పరిష్కారంపై ఆయా శాఖల జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. అర్జీలను గడువులోగా పరిష్కరించాలన్నారు. నిత్యం మానిటర్ చేస్తూ నాణ్యతగా అర్జీలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో అర్జీలను ఎలాంటి పెండింగ్ ఉంచరాదని, ప్రాధాన్యతగా వాటి పరిష్కారానికి జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రీఓపెన్ పెండింగ్ వాటిని సకాలంలో పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీల పరిష్కారంపై శాఖల వారీగా టాప్ 20 స్థానాలను ప్రకటించడం జరిగింది. వాటిలో మొదటి స్థానంలో అగ్రికల్చర్, రెండవ స్థానంలో పబ్లిక్ హెల్త్, మూడో స్థానంలో పంచాయతీరాజ్, నాలుగో స్థానంలో ఎస్పీడీసీఎల్, ఐదో స్థానంలో ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ ఉన్నాయని, మిగతా శాఖలు కూడా సకాలంలో ప్రజా సమస్యల అర్జీలను పరిష్కరించే విధంగా చూడాలని జిల్లా కలెక్టర్ (ఎఫ్.ఏ.సి) జిల్లా అధికారులను ఆదేశించారు.ఎన్టీఆర్ భరోసా పింఛన్లను జనవరి 1 తేదీన నూతన ఆంగ్ల సంవత్సరం కావడంతో ఒకరోజు ముందుగానే ఈనెల 31వ తేదీన పింఛన్లు పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మంగళవారం ఉదయం నుండి పింఛన్ పంపిణీ కార్యక్రమం చేపట్టాలన్నారు. మండల, నియోజక ప్రత్యేక అధికారులకు పెన్షన్స్ సొమ్మును సోమవారం సాయంత్రం లోపల బ్యాంకుల నుండి నగదును డ్రా చేసే విధంగా చూడాలని, అలాగే రేపు ఉదయం పింఛన్ కార్యక్రమాలు యధావిధిగా సకాలంలో ప్రారంభించే విధంగా చూడాలని, ఎక్కడ ఎలాంటి పొరపాట్లు అవకాశం లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీ పరిధిలో సకాలంలో పింఛన్ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టాలని మున్సిపల్ కమిషనర్లను, ఎంపీడీవోలకు ఆదేశించారు.ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ.మాలోల, సిపిఓ అశోక్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, జడ్పి సిఈఓ ఆర్. రామచంద్ర రెడ్డి, హౌసింగ్ పిడి శైలజ, డ్వామా పిడి సలీమ్ భాష, డిఆర్డిఏ పిడి ఈశ్వరయ్య, ఐసిడిఎస్ పిడి వనజా అక్కమ్మ, డిటిసి వీర్రాజు, హార్టికల్చర్ డిడి నరసింహారావు, ఏపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి, పశుసంవర్ధక శాఖ జెడి వెంకటస్వామి, ఆర్టీసీ ఆర్ఎం సుమంత్, డిపిఓ నాగరాజునాయుడు, హెచ్.ఎల్.సి. ఎస్ఈ రాజశేఖర్, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ విశ్వనాథరెడ్డి, బిసి వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి ప్రతాప్ సూర్యనారాయణ రెడ్డి, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి రామసుబ్బారెడ్డి, సైనిక సంక్షేమ శాఖ అధికారి తిమ్మప్ప, డిటిడబ్ల్యూఓ రామాంజనేయులు, సర్వే ఏడి రూప్ల నాయక్, ఏపీఎస్పీడిసిల్ ఎస్ఈ సంపత్ కుమార్, డిసిఓ అరుణకుమారి, జిల్లా రిజిస్టర్ భార్గవ్, ఇంటర్మీడియట్ బోర్డ్ ఆర్ఐఓ వెంకటరమణ నాయక్, డీఈవో ప్రసాద్ బాబు, డిఐపిఆర్ఓ గురుస్వామి శెట్టి, ఎల్డిఎం నర్సింగరావు, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీధర్, డిఎంహెచ్ఓ అధికారులు, డిసిహెచ్ఎస్ డా.పాల్ రవికుమార్, ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.వేంకటేశ్వరరావు, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ మాణిక్యరావు, ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ జిల్లా కోఆర్డినేటర్ డా.కిరణ్ కుమార్ రెడ్డి, స్కిల్ డెవలప్మెంట్ అధికారి ప్రతాప్ రెడ్డి, జిల్లా ఉపాధి కల్పన అధికారిని కళ్యాణి, సంక్షేమ శాఖ ఏడి రసూల్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ విద్యార్థి ఆచూకీ కనిపెట్టండి

### జిల్లా ఎస్పీ రత్నకు ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి

### ఎస్పీతో మర్యాదపూర్వక భేటి

### కూటమి ప్రభుత్వం వచ్చాక శాంతి భద్రతలు గాడిన పడ్డాయన్న సునీత



**అనంతపురం బ్యూరో డిసేంబర్ 30 నవభూమి** నాలుగు రోజుల క్రితం ధర్మవరం నుంచి మచిలీపట్నం రైలులో ప్రయాణించి కనిపించకుండా పోయిన ఇంటర్ విద్యార్థి మనోజ్ కుమార్ ఆచుకీ కొనుగొనాలని జిల్లా ఎస్పీకి రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి చేశారు. సోమవారం పుట్టపర్తిలో జిల్లా ఎస్పీ రత్నతో మర్యాదపూర్వకంగా భేటి అయ్యారు. రాప్తాడు నియోజకవర్గంలో శాంతి భద్రతలపై ఇరువురు చర్చించారు. ఈనెల 26న రామగిరి మండలం కుంటిమద్ది పంచాయతీలోని శ్రీహరిపురం గ్రామానికి చెందిన 17ఏళ్ల మనోజ్ కుమార్ కనిపించకుండా పోయిన అంశం గురించి చర్చించారు. విజయవాడ కేమ్ బ్రిడ్జి కళాశాలలో చదువుతున్న మనోజ్ కుమార్ ఈనెల 26న ధర్మవరం నుంచి మచిలీపట్నం వెళ్లే రైలులో బంధువులతో కలిసి బయలుదేరాడని. బంధువులు గుంటూరు రైల్వే స్టేషన్ లో రైలు నుంచి దిగగా విజయవాడ జంక్షన్ లో దిగాల్సిన మనోజ్ ఆచూకీ లేకుండా పోయాడన్నారు. ఈ ఘటనపై విజయవాడ సత్యనారాయణపురం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారని ఇప్పటి వరకు బాలునికి సంబంధించిన ఎలాంటి సమాచారం లేదన్నారు. ఈ సంఘటనను సీరియస్ గా తీసుకుని బాలుడు ఆచుకీ కనుగొనాలని ఎస్పీకి విజ్ఞప్తి చేశారు. ఈసందర్భంగా సునీత మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక శాంతి భద్రతలు అదుపులో ఉన్నాయన్నారు. గతంలో ఉన్న కక్ష సాధింపులు ఇప్పుడు ఎక్కడాలేవన్నారు. చట్టం ముందు అంతా సమానమేనని.. పోలీసులకు తాము పూర్తిగా సహకరిస్తున్నామని ఎమ్మెల్యే సునీత తెలిపారు

# ఆడంబరాలు వద్దు సేవా కార్యక్రమాలే ముద్దు



**యర్రగొండ పాలెం డిసేంబర్30నవభూమి.:** యర్ర గొండ పాలెం తెలుగు దేశం పార్టీ ఇంచార్జి గూడూరి ఏరిక్షన్ బాబు మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా నాకు శు భాకాంక్షలు చెప్పేందుకు వచ్చే ప్రజలు, అధికారులు, నా కూటమి కుటుంబసభ్యులకు, సన్నిహితులకు,నేను తెలియజెసె విషయం.మీరు నాపట్ల చూపే అభిమానానికి నమస్కరిస్తూన్నాను . బొకేలకు, శాలువాలకు, మిఠాయిలు తీసుకువచ్చి సత్కారాలు చేయవద్దుని. ఆ ఖర్చుతో పేద విద్యార్ధులకు సాయం అందించే పుస్తకాలు, పెన్నులు. లాంటివి పిల్లలకు ఉపయోగపడే వస్తువులు తీసుకొస్తే మంచిదని భావిస్తున్నాను. విద్యార్థులకు ఉపయోగపడే కార్యక్రమలుచెయ్యాలి అని పిలుపునిచ్చారు

# హైందవ శంఖారావం సంఘీభావ ర్యాలీ

**మదనపల్లె డిసేంబరు 29నవభూమి:** విజయవాడలో హైందవ శంఖారావం బహిరంగ సభకు సంఘీభావంగా ఆదివా రం మదనపల్లె పట్టణంలో విశ్వ హిందూపరిషత ఐక్యవేదిక స భ్యులు ఘనంగా ర్యాలీ నిర్వహిం చారు. స్థానిక టీటీడీ కళ్యాణ మండపం నుంచి ర్యాలీ ప్రారం భమై దేవళం వీధిలోని ప్రసన్న వెంకటరమణస్వామి ఆలయం వరకు సాగింది.

ఈ సందర్భంగా విశ్వహిం దూపరిషత ఐక్యవేదిక సభ్యులు మాట్లాడుతూ దేశంలోని దేవాలయాలను, హిందు వులను కాపాడుకోవడానికి విజయవాడలో జనవరి 5వ తేదీన జరిగే హైందవ శంఖా రావం బహిరంగ సభను ప్రతి ఇక్క హిందువు హాజరై తమ సత్తాను చాటాలని పిలు పునిచ్చారు. కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ నాయకులు బండిబాలాజీ, బర్నేపల్లె రవికుమా ర్, బంది ఆనంద్, వరదారెడ్డి నారథరెడ్డి, లక్ష్మీపతి, భగవాన, తదితరులు పాల్గొన్నారు.

### కరెంటు సర్దుబాటు చార్జీలు

# రద్దు చేయాలి:సిపిఎం

**మాడుగుల డిసేంబర్ 30 నవభూమి** : మండలం కేంద్రం మాడుగుల లో స్థానిక బస్ కాంప్లెక్స్ వద్ద రాష్ట్రంలో విద్యుత్ చార్జీలు పెంపును వెంటనే ఉపసంహరించుకో వాలని సోమవారం సంతలో కరపత్రాలు పంచుతూ నిరసన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మాడుగుల మండల కార్యదర్శి ఇరట నరసింహమూర్తి మాట్లాడుతూ రాష్ట్రం లో విద్యుత్ ఛార్జీల పెంపుకు ఇ ఆర్ సి ఓకే చెప్పిందని తెలిపారు. 2023-24 సంవత్సరానికి సంబంధించి 9,412 కోట్ల ఇంధన సర్దుబాటు ఛార్జీలను వసూలు చేయాలని ఆదేశించిందని అన్నారు.ఇది అత్యంత దుర్మార్గపు అలోచన అని దుయ్య బట్టారు.యూనిట్ కు 92 పైసల చొప్పున వసూలు చేయాలని నిర్ణించిందని తెలిపారు. దాదాపు రూ.7,912 కోట్లు ప్రజలపై భారం మోపింది తెలిపారు.సూపర్ సిక్స్ హామీలతో అదికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఇలా ప్రజలను నమ్మించి మోసం చేయడం అన్యాయమన్నారు.మద్యం ధర తగ్గించినట్లు పోజులు కోట్టిన ప్రభుత్వం విద్యుత్ చార్జీలు పెంచడం ప్రజలు పై బారాలు వేయడం సిగ్గు చేటన్నారు.మంచి నూనె పప్పు వెళ్ళుళ్ళి, కంది పప్పుతో పాటు అన్ని రకాల నిత్యవసర వస్తువులు ధరలు విపరీతంగా పెరిగి పోయాయని




తెలిపారు.రైతులు పండించిన పంటలకు మద్దతు ధర కూలీలకు కూలి రేట్లు మాత్రం పెరగ లేదన్నారు.ఇప్పటికే స్మార్ట్ మీటర్లు బిగింపు ను వేగవంతం చేసిందని తెలిపారు.ఒక మీటరు రేటు పదిహేను వేలు నుండి ముప్పై వేలు రూపాయల ఖర్చుతో అదాని కంపెనీకి అప్పగించిందని తెలిపారు.రానున్న రోజుల్లో ఈ మీటర్లు సెల్ పోన్ టివి డిస్ మాదిరిగా రిచార్జి చేసుకోవడం తో పాటు, మీటరు ఖరీదు బిల్లుతో వాయిదా పద్దతిలో కట్ట వలసి ఉంటుందని తెలిపారు. విద్యుత్ చార్జీలు పెరగడం వలన విద్యుత్ పై తయారు అయ్యే ప్రతి వస్తువు ధరలు పెరుగుతాయని ప్రజల పై మరింత ధరలు బారాలు పడతాయని తెలిపారు.వెంటనే పెంచిన కరెంట్ చార్జీల పెంపును ఉప సంహరించు కోక పోతే ప్రజలు అగ్రహానికి గురికాక తప్పదని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకురాలు కే భవాని పాలకొండ అయ్యప్ప. రాజేష్. పాల్గొన్నారు.

### రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను అవహేళన చేసిన

# అమిత్ షా దేశద్రోహి

- మంత్రివర్గం నుండి వెంటనే భర్తరఫ్ చేయాలి
- వామపక్ష దళిత ప్రజా సంఘాల డిమాండ్

**అమలాపురం (నవభూమి)**అధికార మదంతో అడుగడుగునా కుల వివక్షతతో సాక్షాత్తు పార్లమెంటులో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను అవహేళన చేసి రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిన కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా మతోన్మాదం మదమెక్కిన దేశద్రోహి అని తక్షణం కేంద్ర మంత్రి పదవి నుండి భర్తరఫ్ చేయాలని వామపక్ష దళిత ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ పై అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ 10 వామపక్ష పార్టీలు ఇచ్చిన పిలుపులో భాగంగా సోమవారం అమలాపురం కలెక్టర్ కార్యాలయం వద్ద వామపక్ష దళిత ప్రజా సంఘాలు నిరసన ధర్నా నిర్వహించారు అమిత్ షా డౌన్ డౌన్ కాబట్టి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు ఈ సందర్భంగా వామపక్ష దళిత ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ భారత రాజ్యాంగం పై ప్రమాణం చేసి కేంద్ర హెూం మంత్రిగా గద్దెనెక్కిన అమిత్ షా అడుగడుగునా మతోన్మాదంతో కుల ఉన్మాదంతో ఉద్దేశపూర్వకంగా నవ భారత రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అవహేళన చేస్తూ అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని భారత రాజ్యాంగాన్ని అవమాన పరచడమేనని ఆరోపించారు అంబేద్కర్ ను అవమానపరిచే విధంగా అమిత్ షా మాట్లాడితే ప్రధానమంత్రి మోడీ వత్తాసు పలకడంలో ఆంతర్యమేమిటని ఇది చాలా అన్యాయమని అన్నారు భారత రాజ్యాంగాన్ని అనుసరించే దేశంలో పరిపాలన జరుగుతుందా లేక మీ సొంత అజెండానా అని బిజెపి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు మూడవసారి గద్దెనెక్కిన ఎన్ డి ఏ ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని రద్దు రద్దు చేయాలని ఆలోచనతోనే అంబేద్కర్ గారిని అవమానిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు అమిత్ షా వాక్యాలపై దేశవ్యాప్తంగా ప్రజలు నిరసన వ్యక్తం చేస్తుంటే ప్రధాని నరేంద్ర మోడీ స్పందించకపోవడం దారుణమని అన్నారు ఇప్పటికైనా అమిత్ షా కేంద్రమంత్రి నుండి బర్త రఫ్ చేయాలని దేశ ప్రజలకు అమిత్ క్షమాపణలు చెప్పాలని అంబేద్కర్ పై షా చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని డాక్టర్ అంబేద్కర్ జోలికొస్తే కబడ్దార్ అంటూ డిమాండ్ చేశారు లేని పక్షంలో దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు అనంతరం డిమాండ్స్ తో కూడిన వినతిపత్రాన్ని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ కు అందించారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు దళిత ఐక్యవేదిక కన్వీనర్ జంగా బాబురావు కార్యదర్శి ఇసుకపట్ల రఘుబాబు సిపిఐ జిల్లా కార్యదర్శి కే సత్తిబాబు పి డి ఎస్ యు విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రేవు తిరుపతిరావు గెద్దం సురేష్ బాబు బి ఎస్ పి ఇన్చార్జ్ పొలమూరి మోహన్ బాబు ఐద్వా కార్యదర్శి టి నాగ వరలక్ష్మి శెట్టిబత్తుల తులసిరావు గోగి మురళి మోకా శ్రీను పృథ్వీరాజ్ లావణ్య దుర్గ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు



# ఈవీఎం గోడౌన్లను తనిఖీ చేసిన కలెక్టర్



**నెల్లూరు,డిసేంబర్ 30,(నవభూమి)::** ఈవీఎంల గోడౌన్ల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేసి నిరంతరం నిఘా ఉంచాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు.త్రైమాసిక తనిఖీల్లో భాగంగా సోమవారం సాయంత్రం స్థానిక ఆర్డీవో కార్యాలయ ప్రాంగణంలోని ఈవీఎంల గోడౌన్లను రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ గోడౌన్ల లోని ఈవీఎంలు,వివి ప్యాట్లను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పరిశీలించారు.గోడౌన్ పరిసరాల్లో భద్రతాపరంగా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు పలు సూచనలు చేశారు.కలెక్టర్ వెంట ఆర్డిఓ అనూష,తాసిల్దార్ షఫీ మాలిక్,డీటీ అశోక్ వర్ధన్,టిడిపి,బిజెపి, వైయస్సార్ కాంగ్రెస్,బిఎస్పీపార్టీల ప్రతినిధులు రసూల్, శ్రీనివాస్,మురళీధర్ రెడ్డి,శ్రీరామ్, తదితరులు ఉన్నారు.జిల్లా సమాచార, పౌర సంబంధాల అధికారి, నెల్లూరు వారిచే జారీ.

# మాదాసి కురువ, మాదారి కురువలకు ఇచ్చిన సర్టిఫికెట్లను జాబితా నుండి తొలగించాలి

### తహసీల్దార్‌కు విన్నవించిన ఎమ్మార్పీయస్ నాయకులు



**కౌతాళం, డిసేంబర్ 30(నవభూమి న్యూస్):** మాదాసి కురువ, మాదారి కురువలకు ఇచ్చిన సర్టిఫికెట్లను జాబితా నుండి తొలగించాలని ఎమ్మార్పీయస్ మండల సహాయ కార్యదర్శి ఉప్పరల్ శేఖర్, మండల ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం తహసీల్దార్ రజనీకాంత్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో వాలంటీర్ ఆధ్వర్యంలో మాదాసి కురువ మరియు మాదారి కురవలకు ఎస్సీ మాదిగ సర్టిఫికెట్లు ఇవ్వడం జరిగిందన్నారు. కాబట్టి ఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో తహసిల్దార్ కి గతంలో మాదాసి కురువ, మాదారి కురువులకు ఇచ్చిన సర్టిఫికెట్లను జాబితా నుండి తొలగించాలన్నారు. ముమ్మందు ఇలాంటివి జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీయస్ మండల అధ్యక్షుడు ఆనంద్, అధికార ప్రతినిధి చిన్న, సభ్యులు రాంప్రసాద్ రమేష్ ,హుస్సేన్ ,ముత్తన్న పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖలో జగన్ బిగ్ స్కాం

**అమరావతి:(నవభూమి):** గత జగన్ ప్రభుత్వం విద్యుత్ శాఖను సొంత జేబు సంస్థలా మార్చుకుంది. విద్యుత్ సంస్థల అవసరాలు.. నిధుల వెసులుబాటుతో సంబంధం లేకుండా సొంత లాభాలకే ప్రాధాన్యత నిచ్చింది. కమీషన్.. పోస్టులను అమ్ముకునేందుకే కొన్ని సబ్‌స్టేషన్ల పనులను ప్రతిపాదించింది. కడప జిల్లాలో ఎంపీ అవినాష్‌రెడ్డి సిఫార్సుతో 68 సబ్‌స్టేషన్లు.. అప్పటి మంత్రి పెద్దిరెడ్డి నియోజకవర్గ పరిధిలో 30 సబ్‌స్టేషన్ల నిర్మాణానికి డిస్కంలు అనుమతించాయి. ఇదే విధంగా వైఎస్సార్‌సీపీ నేతలు పోటీపడి అవసరం లేని చోట్ల సబ్‌స్టేషన్లను మంజూరు చేయించుకున్నారు. సరైన అధ్యయనం లేకుండా మంజూరు చేసిన వాటిని గుర్తించి.. ఇప్పటికీ నిర్మాణం మొదలుపెట్టని 140 సబ్‌స్టేషన్లను కూటమి ప్రభుత్వం రద్దు చేసింది. దీనివల్ల ఒక్కొక్క సబ్‌స్టేషన్ నిర్మాణానికి సుమారు రూ. 2.5 కోట్ల చొప్పున.. డిస్కంలపై సుమారు రూ.350 కోట్ల మేర ఆర్థిక భారం తగ్గింది.

# బీవి నగర్ బిజెపి మండల అధ్యక్షుడిగా గుంజి శ్రీనివాసులు



**నెల్లూరు,డిసేంబర్ 30,(నవభూమి)::** నెల్లూరు నగరంలోని బీవినగర్ మండల బిజెపి కార్యాలయంలో నెల్లూరు జిల్లా ఎలక్షన్ కమిటీ ఏఆర్ఓ వెంపులూరిభాస్కర్ గౌడ్,మండల ఆర్ వో మారు బోయినశ్రీనివాసులు మండల ఎన్నిక కార్యక్రమాన్ని నిర్వహించారు.నక్కా సత్యనారాయణ,ఏటూరి ఏడుకొండలు,మామిడి వంశీ మద్దతు తెలుపగా బూత్ అధ్యక్షులు అందరి ఆమోదంతో గుంజి శ్రీనివాసులు ని ఏకగ్రీవంగా ఎనుకున్నారు.బీవినగర్ మండలం (20,21,22,23,24, డివిజన్ల) అధ్యక్షునిగా ఎంపిక చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి యర్రబోలు రాజేష్,ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోసూరు బాలయ్య గౌడ్,సీనియర్ బిజెపి నాయకులు గెట్టి బోయిన పెద్ద రోశయ్య,బి శివ లక్ష్మమ్మ,దేవి రెడ్డి హరిచంద్ర రెడ్డి,ఎస్టీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కట్టా వెంకటరమణ,బత్తల మల్లికార్జున,భవన నిర్మాణకార్మిక సంఘం కన్వీనర్ గడ్డమడుగు రమేష్,బిజెపి నాయకులు,కార్యకర్తలు, పాల్గొన్నారు.

# దళిత ఎంపీడీవో జవహర్ బాబుపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించిన దళిత సేన

### అన్నమయ్య జిల్లా, గాలివీడు మండలం

**దెందులూరు డిసేంబరు 30 నవభూమి** ఏలూరు జిల్లా దళిత సేన ముఖ్య నాయకుల సమావేశం చింతలపూడి నియోజకవర్గం లింగపాలెం మండలం లో దళిత సేన ఏలూరు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సికాకొల్లు స్టాలిన్ అధ్యక్షతన జరిగిన ఏలూరు జిల్లా ముఖ్య నాయకుల సమావేశంలో దళిత సేన వ్యవస్థాపక అధ్యక్షులు జిజ్జువరపు రవి ప్రకాష్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా గాలివీడు మండలం ఇటీవల దళిత ఎంపీడీవో జవహర్ బాబు పై జరిగిన దాడిని దళిత సేన తరుపున తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు కావున జవహర్ బాబు పై దాడికి పాల్పడిన వారిని వెంటనే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు ఇటువంటి దాడులు దళిత అధికారులపై జరగకుండా నిరోధించుటకు రాష్ట్ర ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకునే నిమిత్తం రాష్ట్ర పోలీస్ శాఖ కు తగు ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు సమావేశంలో దళిత సేన ఏలూరు జిల్లా ప్రధాన కార్యదర్శి పింగుల ఈదియా చింతలపూడి నియోజకవర్గ దళిత సేన మహిళా అధ్యక్షురాలు మోనూరిదేవమాత లింగపాలెం మండల దళిత సేన బీసీ సెల్ అధ్యక్షులు కొప్పుల నాగేందర్ లింగపాలెం మండల దళిత సేన ఎస్సీ సెల్ ఇంచార్జ్ పచ్చి గొల్ల ఉదయభాను చింతలపూడి పట్టణ అధ్యక్షులు కార్తీక్ లింగపాలెం మండల గౌరవ అధ్యక్షులు మోహన్ రావు ఎర్రంపల్లి గ్రామ అధ్యక్షులు నాగేశ్వరరావు సింగ గూడెం గ్రామ ఎస్సీ సెల్అధ్యక్షులు శ్రీనివాసరావు సింగ గూడెం బీసీ సెల్ అధ్యక్షులు చురవంచు రవీంద్ర సింగగుడెం గ్రామ కార్యదర్శి పంతం గోపి మొదలగువారు సమావేశంలో పాల్గొన్నారు



# బీసీ హాస్టల్‌ను ఎంపీడీవో వసంత నాయక్,అధ్యక్షుడు పయ్యావుల ప్రసాదు సందర్శన





**పులల చెరువు డిసేంబర్ 30నవ భూమి** పుల్లల చెరువు మండల కేంద్రంలో ఉన్న బీసీ హాస్టల్ ను ఎంపీడీవో వసంత నాయక్. తెలుగుదేశం పార్టీమండల అధ్యక్షుడు పయ్యావుల ప్రసాదు సందర్శించారు. విద్యార్థులతో విద్యా బోధన గురించి అడిగి తెలుసుకున్నారు అదే క్రమంలో హాస్టల్ మెనూ పరిశీలించి విద్యార్థులతో కలసి భోజనం చేశారు పదవ తరగతి విద్యార్థులను ఉద్దేశించి కష్టపడి చదివితే భవిష్యత్ నీతోనే అభివృద్ధి అవుతుందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ సిబ్బంది తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు

# అవార్డు గ్రహీత డాక్టర్ రవితేజకు సత్కారం

**ఉప్పలగుప్తం (నవభూమి)** అంబేద్కర్ కోనసీమజిల్లా ఉప్పలగుప్తం మండలం చల్లపల్లిలో బెస్ట్ ఎక్స్ లైన్స్ డాక్టర్ గా అవార్డు పొందిన కోనసీమ కేర్ హాస్పిటల్ అధినేత డాక్టర్ శ్రీ కారెం రవితేజ యమ్.డి గారిని చల్లపల్లి అంబేద్కర్ సంక్షేమ సంఘం సభ్యులు గ్రామ పెద్దలు ఘనంగా సత్కరించారు. డాక్టర్ రవితేజ గారు చేస్తున్న వైద్య వృత్తికి బెస్ట్ ఎక్స్ లైన్స్ డాక్టర్ గా అవార్డు రావడం ఎంతో గర్వకారణం అని పెద్దలు కొనియాడారు. ఈ సన్మానకార్యక్రమంలో కాట్రూ ఆనందరావు కుసుమ వెంకన్న పోలిశెట్టి శివాజీ యుగకర్త వెంకటేశ్వరావు బడుగు శ్రీనివాసరావు బూసి బుజ్జిదొర వరసాల సత్యనారాయణ కొల్లు భగవాన్ దాస్ ఇసుకపట్ల నరేష్ బీర బాలరాజు బుంగ పండు గెడ్డం లక్ష్మణరావు కుంచే అంబేద్కర్ కాట్రూ మధు పరమట వెంకటేశ్వరావు జంగా సత్యనారాయణ విప్పర్తి శ్రీను యుగకర్త అబ్బు సల్మాన్ షాహెబ్ మరియు అంబేద్కర్ యువజన సంక్షేమ సంఘం పెద్దలు అధికసంఖ్యలో గ్రామస్తులు పాలుగోన్నారు.



## సమస్యల పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించం

### జిల్లా ఎస్పీ తుషార్ డూడి



**బాపట్ల – నవభూమి :** ఫిర్యాదుదారుల సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించబోమని జిల్లా ఎస్పీ తుషార్ డూడి పోలీస్ అధికారులను హెచ్చరించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని ఎస్పీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజలు వారి సమస్యలను స్వయంగా ఎస్పీకి విన్నవించుకుని,వ్రాతపూర్వకమైన అర్జీలను అందజేశారు. వారి సమస్యలను విని,అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించిన ఎస్పీ సంబంధిత పోలీస్ అధికారులకు ఫోన్ చేసి చట్ట పరిధిలో విచారించి త్వరితగతన అర్జీలను పరిష్కరించాలని ఆదేశించారు. భువివాదాలు,కుటుంబ కలహాలు,ఆర్థిక లావాదేవీల మోసాలు వంటి పలు సమస్యలపై 40 మంది తమ అర్జీలు అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజాసమస్యలు పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చిన ఫిర్యాదులను చట్ట పరిధిలో త్వరితగతిన విచారించి నిర్దిష్ట గడువులోగా పరిష్కరిస్తామన్నారు. పోలీస్ స్టేషన్లకు వివిధ సమస్యల పరిష్కారం కోసం వచ్చే పిర్యాదుదారుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని,సహృదయ భావనతో ఫిర్యాదుదారుల సమస్యలను అడిగి తెలుసుకొని వాటిపై చట్ట పరిధిలో చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదుదారుల సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్,పి.జి.ఆర్.ఎస్ సెల్ ఎస్.ఐ శ్రీనివాసరావు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## సిఎం సహాయ నిధి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే బండారు

**మాడుగుల డిసేంబర్ 30 నవభూమి** : నియోజక వర్గం లోని చీడికాడ , దేవరపల్లి , కె.కోటపాడు మండలాల్లో పలువురు కి సిఎం సహాయ నిధి చెక్కులను స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం సహాయ నిధి పేదలకు అండగా నిలుస్తుందని అన్నారు. వీటిని సోమవారం ఎమ్మెల్యే బండారు చేతులు మీదుగా బాధితులకు అందజేశారు. చీడికాడ మండలం లోని జైతవరం గ్రామానికి చెందిన డి.రమేష్ కు రూ. 1,40,039 , దేవరాపల్లి మండలం లోని ఏ.కొత్తపల్లి గ్రామానికి చెందిన కర్రి అప్పలనర్స కు రూ. 40,000 , తారువా గ్రామానికి చెందిన కైచర్ల సింహాచలం నాయుడు కి రూ. 1,69,647 , కె.కోటపాడు మండలం లోని గవరపాలెం గ్రామానికి చెందిన తోటా ఉమ మహేశ్వర రావు కి రూ. 41,200 సిఎం సహాయ నిధి ద్వారా చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు , మూడు మండలాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





### అర్జీలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం చేసే

# అధికారులపై చర్యలు తప్పవు

### జిల్లా కలెక్టర్ వెంకట మురళి



**బాపట్ల – నవభూమి :** జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం చేసే అధికారులపై చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అధికారులను హెచ్చరించారు. సోమవారం స్థానిక కలెక్టర్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదికను కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజా సమస్యలు పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలపై అధికారులు తక్షణమే స్పందించాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలను పరిష్కరించడానికి రెవెన్యూ డివిజన్ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందడానికి ప్రభుత్వ ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు 2107 మంది హౌస్ హోల్డ్ సర్వేలో విడిగా నమోదయున్నారని కలెక్టర్ అన్నారు. ఎక్కువ శాతం మంది విద్యాశాఖలో వారి కుటుంబ సభ్యులను విడిగా సర్వేలో నమోదు చేసుకున్నారని అని చెప్పారు. హౌస్ హోల్డ్ సర్వే డేటాలో ఉద్యోగస్తుల కుటుంబ సభ్యుల పేర్లను మ్యాపింగ్ చేయాలని ఆయన చెప్పారు. మిస్సింగ్ హౌస్ హోల్డ్ డేటా అమృతలూరు,కొల్లూరు,రేపల్లె,నగరం,బట్టిప్రోలు,చీరాల,జే. పంగులూరు,కర్లపాలెం, బాపట్ల,పి.వి పాలెం,మండలాల్లో డేటా నమోదు చేయాలన్నారు. ప్రాథమిక సహకార సంఘాల డేటాను వెబ్సైట్‌లో అప్లోడ్ చేయాలని ఆయన అధికారులకు సూచించారు. ప్రజా సమస్యలపై పత్రికల్లో వచ్చిన వార్తలకు తీసుకున్న చర్యలపై నివేదికలను ఇవ్వాలని ఆయన అధికారులను ఆదేశించారు. కొల్లూరు మండలంలోని లంక గ్రామాల్లో రోడ్లు,త్రాగునీరు సౌకర్యాలు లేవని ప్రజలుజిల్లా కలెక్టర్‌కు అర్జీలు ఇచ్చారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ జిల్లాపంచాయతీ అధికారి,డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్,గ్రామీణ నీటి సరఫరా శాఖ ఇంజనీర్లు పరిశీలించి సంబంధిత పనులు చేపడానికి అవసరమైన ప్రతిపాదన తయారు చేయాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంపై అవగాహన తెలియజేసే వాల్ పోస్టర్లను,కరపత్రాలను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్,ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాసరావు,బాపట్ల రెవిన్యూ డివిజన్ అధికారి గ్లోరియా,జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్,జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి విలియమ్స్,జిల్లా విద్యాశాఖ అధికారి పురుషోత్తం,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ,డి.ఆర్.డి.ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ పద్మజ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ యానంతీరం బీచ్‌లో క్రీడా సంబరం



**అమలాపురం .డిసేంబర్30.( నవభూమి జిల్లా ప్రతినిధి)** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో. జాతీయస్థాయి మహిళ బీచ్ పోటీలు లో ఎస్ యానం బీచ్ సముద్ర తీరం వేదిక గ నిలిచింది. మూడు రోజులు శుక్రవారం. శనివారం .ఆదివారం. నిర్వహించిన పోటీలలో క్రీడాకారులు పాల్గొని మహిళా బీచ్ వాలీబాల్ పోటీలు హెూరా హెూరీగా మొదటి రోజు జరిగిన ఆరు మ్యాచుల్లో . ఏపీ వెల్ఫ యూనివర్సిటీ పుదుచ్చేరి తమిళనాడు రెండు గోవా విజయం సాధించాయి శనివారం జరిగిన రెండో మ్యాచ్లో లో పశ్చిమ బంగ్లా గుజరాత్ జట్లు తలపడగా గుజరాత్ జట్టు విజయం సాధించింది నాలుగో మ్యాచ్లో తమిళనాడు విజయం సాధించగా ఐదో మ్యాచ్లో ఆంధ్రప్రదేశ్ జట్టు విజేతగా నిలిచింది జట్టు వాట మీ పాలైన పశ్చిమబెంగాల జట్టు క్రీడాకారిణులు ఐశ్వర్య .స్టెన్సీలు. తమ క్రీడా స్ఫూర్తిని చాటారు. ఈ పోటీలలో ఎస్ యానం వాలీబాల్ అసోసియేషన్స్ క్రీడాకారులకు మంచి ప్రోత్సహించింది అని పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు పేర్కొన్నారు ఈ పోటీలు తిలకించడానికి క్రీడాభిమానులు. మరియు కార్మిక శాఖ మంత్రి వాసన్ సెట్ శుభాష్. నిమ్మల రామానాయుడు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందం. గన్నవరం ఎమ్మెల్యే గిడుగు సత్యనారాయణ .ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రు లు పేరా బత్తుల రాజశేఖర్. అర్బన్ డెవలప్మెంట్ చైర్మన్ అల్లాడి స్వామి నాయుడు. టిడిపి సీనియర్ నాయకులు కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు. పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రమణ్యం మరియు కూటమ నాయకులు అభిమానులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. మహిళా బీచ్ వాలీబాల్ విజేత తమిళనాడు2.3.4. స్థానాల్లో వెల్ఫేర్సిటీ పుదుచ్చేరి ఆంధ్ర ప్రదేశ్ జట్లు విజేతగా నిలిచారు. ఈ మూడు రోజులు నిర్వహించిన జాతీయ మహిళా బీచ్ వాలీబాల్ పోటీలు సెమీఫైనల్ పోటీలు ఆదివారం సాయంత్రంతో ముగిసాయి తమిళనాడు జట్టు విజేతగా నిలిచింది వెల్ఫేర్ యూనివర్సిటీ తమిళ నాడు పుదుచ్చేరి ఆంధ్ర ప్రదేశ్ జట్లు సెమీఫైనన్లో తలపడ్డాయి తమిళనాడు వెల్ఫేర్ యూనివర్సిటీ . జ ట్లు ఫైనల్ కు చేరుకున్నాయి. మూడో స్థానం కోసం ఆంధ్రప్రదేశ్ పుదుచ్చేరి విజయం సాధించింది ఫైనల్ లో వెల్ఫేర్ యూనివర్సిటీ పై తమిళనాడు విజయం సాధించింది మొదటి నాలుగు స్థానాల్లో నిలిచిన జట్టుకు వరుసగా 50, వేలు 40, వేలు 30 వేలు 20,000 చొప్పున బహుమతి అలాగే తమిళనాడు పుదుచ్చేరి మధ్య పోటీలలో తమిళనాడు జట్టుకు . ట్రోఫీని అమలాపురం శాసనసభ్యులు అయితా బత్తుల ఆనందరావు అందజేశారు..





## ఇసుక అక్రమ తవ్వకాలు,తరలింపులు బాపట్ల జిల్లాలో జరిగితే ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించం

### జిల్లా కలెక్టర్ వెంకట మురళి



**బాపట్ల – నవభూమి :** ఇసుక అక్రమ తవ్వకాలు,తరలింపులు బాపట్ల జిల్లాలో జరిగితే ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని ఆర్డిఓలను జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి హెచ్చరించారు.ఇసుక అక్రమ రవాణా,తరలింపులపై ఆర్డీవోలతో సోమవారం స్థానిక కలెక్టర్ ఛాంబర్‌లో ఆయన సమావేశం నిర్వహించారు. ఇసుక అక్రమ తవ్వకాలు,తరలింపులు అరికట్టడానికి టాస్క్ ఫోర్స్ కమిటీలు సమర్థంగా పనిచేసేలా అధికారులు పర్యవేక్షించాలని కలెక్టర్ చెప్పారు.ప్రతి మండల స్థాయిలో టాస్క్ ఫోర్స్ కమిటీలు చురుగ్గా ఉండాలన్నారు.పట్టా భూములు,అసైన్డ్ భూములు, రైల్వే భూములు,చెరువు పోరంబోకు భూములలో ఇసుక తవ్వకాలకు బాపట్లలో ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని స్పష్టం చేశారు.అక్రమ లేఅవుట్‌లు వేసినా సహించేది లేదన్నారు.చీరాల,వేటపాలెం తదితర మండలాలలో ఇసుక అక్రమ తవ్వకాలు జరుగుతుంటే అధికారులు ఏం చేస్తున్నారని నిలదీశారు.విధుల పట్ల నిర్లిప్తంగా వ్యవహరించిన తహసిల్దార్‌లపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.మీ డివిజన్ మొత్తం పూర్తిగా మీ ఆధీనంలో ఉండాలన్నారు.అధికారులు మరింత నిబద్ధతతో పనిచేయాలని హెచ్చరించారు.విధుల పట్ల నిర్లిప్తంగా వ్యవహరించిన రెవిన్యూ అధికారులపై ఇప్పటికే చర్యలు తీసుకున్నామని కలెక్టర్ చెప్పారు.చీరాల తహసిల్దార్ కె.గోపికృష్ణకు షోకాజ్ నోటీస్ జారీ చేశామన్నారు.చీరాల మండలం ఆర్ఐ కె.నాగ కుమార్,అదే మండలంలో తోటవారిపాలెం విఆర్ఓ ఎస్.శివరామిరెడ్డి,బోయినవారిపాలెం విఆర్ఓ పి.తులసీరావులను సస్పెండ్ చేశామని కలెక్టర్ తెలిపారు.అక్రమాలు జరుగుతుంటే పట్టించుకోకుండా ఉన్న వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్,బాపట్ల,చీరాల,రేపల్లె ఆర్.డి.ఓలు పి.గ్లోరియా, చంద్రశేఖర్,రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పోతనపూడి అగ్రహారంలో పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమం

**మాడుగుల డిసేంబర్ 30 నవభూమి** : మండలం పోతనపూడి అగ్రహారం లో సోమవారం పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మండల తహసిల్దార్ కె.రమాదేవి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కాలనీ లో పలు సమస్యలపై మాట్లాడడం జరిగింది.ఆ కాలనీలో ఉన్న సమస్యలన్నింటిని జిల్లాస్థాయి ఉన్నత అధికారులకు దృష్టికి తీసుకువెళ్తామని, అలాగే అంబేద్కర్ భవనానికి లోతట్టు ప్రాంతం గా ఉన్న భవనం యొక్క సమస్యపై జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని అన్నారు.గతంలో జరుగుతున్న మీటింగ్ సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ నుంచి ఏ ఒక్క అధికారి కూడా హాజరు కావడం లేదు ఏ విషయాలు అడిగిన రకరకాల సాకులు చెప్పి తప్పించుకుంటున్నారు.ఈ విషయం గురించి కూడా ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మోనీటరీంగ్ కమిటీ మెంబర్ మరువాడ ఈశ్వరరావు , గ్రామ విఆర్వో పాల్గొన్నారు.







## రహదారులపై ప్రజలు సురక్షితంగా ప్రయాణించడం ప్రభుత్వ ముఖ్య లక్ష్యం

### జిల్లా కలెక్టర్ వెంకట మురళి



**బాపట్ల – నవభూమి :** రహదారులపై ప్రజలు సురక్షితంగా ప్రయాణించడం ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. రహదారులపై గుంతలు పూడ్చే కార్యక్రమంపై రోడ్లు,భవనాలుశాఖ అధికారులు,గుత్తేదారులతో సోమవారం స్థానిక కలెక్టర్ చాంబర్లో ఆయన సమీక్ష నిర్వహించారు.జిల్లాలోని ప్రధాన రహదారుల మరమ్మతులు,గుంతలు పూడ్చే ప్రక్రియ గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అధికారులు నిత్యాదారులు నిర్లిప్తంగా వ్యవహరిస్తే సహించేది లేదని హెచ్చరించారు.ఇప్పటికే పనులు ప్రారంభం కానీ ఏజెన్సీలకు నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు.జనవరి 15వ తేదీలోగా పనులు పూర్తి కాకపోతే నోటీసులు ఇవ్వాలన్నారు.కంకర తరలించే సమయంలో మైన్స్ అధికారులు పన్ను వసూలు చేస్తున్నారని,తదుపరి ఆర్ అండ్ బి అధికారులకు అదే వాహనానికి పన్నులు చెల్లించాల్సి వస్తుందని గుత్తేదారులు కలెక్టర్‌కు విన్నవించారు.స్పందించిన కలెక్టర్ రాష్ట్ర ఉన్నతాధికారులతో ఫోన్‌లో మాట్లాడారు.సమస్యను తక్షణమే పరిష్కరిస్తున్న నేపథ్యంలో జనవరి 30వ తేదీ నాటికి పూర్తిచేయాలని ఆదేశించారు.అప్పటికి చేయకపోతే గుత్తేదారుల ఒప్పందాలు పూర్తిగా రద్దు చేయాలని స్పష్టం చేశారు.పాత పద్ధతిలో మాదిరిగా పనిచేస్తే సహించేది లేదన్నారు.బాపట్ల జిల్లాలోని రాష్ట్రీయ రహదారులపై 22 పనులు మంజూరు కాగా,159 కిలోమీటర్ల మేర పనులు చేపట్టాల్సి ఉందన్నారు.ఇందు కొరకు రూ.5.35 కోట్ల నిధులు వచ్చాయన్నారు.కేవలం 73 కిలోమీటర్ల మేర 9 పనులు మాత్రమే పూర్తయ్యాయన్నారు. జిల్లాలోని ప్రధాన రహదారులపై మొత్తం 584 కిలోమీటర్ల మేర మరమత్తులు చేపట్టాల్సి ఉండగా 101 పనులుగా విభజించినట్లు తెలిపారు.ఇందు కొరకు రూ.27.92 కోట్లు నిధులు వచ్చాయన్నారు.ఒప్పందాల గడువు సమీపిస్తున్నప్పటికీ ప్రస్తుతం 224 కిలోమీటర్ల మేర పనులు పూర్తి చేయడంపై ఆరా తీశారు.నిధులు పుష్కలంగా ఇచ్చినప్పటికీ పనులు జరగక పోవడంపై ఆయన అసహనం వ్యక్తం చేశారు.ఒప్పందాల మేరకు పనులు వేగంగా పూర్తి చేయాలని,జాప్యం చేస్తే సహించేది లేదన్నారు.ప్రజల నుంచి అసంతృప్తి రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా రహదారులు భవనాల శాఖ ఎస్ఈ వి.శ్రీనివాసరావు,డిఈలు,గుత్తేదారులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర వేడుకలు ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలి

- మద్యం సేవించి వాహనాలను నడిపితే ఉపేక్షించం ◆ జిల్లా ఎస్పీ తుషార్ డూడి
- అల్లర్లు సృష్టించిన, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన కఠిన చర్యలు తప్పవు
- సైలెన్సర్ లేకుండా వాహనాలు నడిపితే వాహనం సీజ్ చేస్తాం

**బాపట్ల – నవభూమి :** సైలెన్సర్ లేకుండా తీవ్రమైన రణగొణ ధ్వనులు సృష్టిస్తూ ఇతరులకు ఇబ్బందికరంగా ద్విచక్ర వాహనాలు నడిపితే వాహనం సీజ్ చేస్తామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ప్రజలను హెచ్చరించారు.మంగళవారం రాత్రి జరుపుకొనే నూతన సంవత్సర వేడుకలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకొనేందుకు ప్రజలకు పలు సూచనలు చేస్తూ సోమవారం జిల్లా ఎస్పీ పత్రిక ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగావారు మట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా శాంతియుత వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలని సూచించారు. ట్రిపుల్ రైడిరగ్,రాంగ్‌రూట్ డ్రైవింగ్ చేయవద్దని యువతకు సూచించారు.మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన,మైనర్లు వాహనాలు నడిపిన,అతివేగంగా నిర్లక్ష్యంగా,రణగొణ ధ్వనులు సృష్టిస్తూ వాహనాలు నడిపిన వాటిని సీజ్ చేసి కేసులు నమోదు చేస్తామన్నారు.బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిని ఉపేక్షించేది లేదన్నారు.వారిపై కేసులు నమోదు చేసి సంబంధిత కోర్టులలో హాజరుపరిచి భారీ మొత్తంలో జరిమానా విధించే విధంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.గుంపులు,గుంపులుగా తిరుగుతూ ఇతరులను ఇబ్బందులకు గురిచేసే విధంగా వ్యవహరించినా,మహిళలు,యువతులను వేధించినా,ఈవ్ టీజింగుకు పాల్పడినా కఠిన చర్యలు తప్పవన్నారు.బహిరంగ పార్టీలు నిర్వహించడం,నృత్యాలు చేయడం,పరిమితికి మించిన ధ్వనితో డీజేలు ఏర్పాటు చేయడం,బాణాసంచా కాలుస్తూ ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.ప్రభుత్వం నిర్ధేశించిన సమయం వరకు మాత్రమే మద్యం విక్రయాలు జరపాలన్నారు.నిబంధనలు ఉల్లంఘిస్తే ఆయా మద్యం దుకాణాలు,బార్లపైన చర్యలు తీసుకుంటామన్నారు.నూతన సంవత్సర వేడుకల పేరుతో మంగళవారం అర్ధ రాత్రి ఒంటి గంట తరువాత ప్రజలెవ్వరూ రహదారులపై,వీధులలో తిరగరాదన్నారు.ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలలో భాగంగా మంగళవారం పోలీస్ అధికారులు,సిబ్బంది ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహిస్తారన్నారు.ముఖ్యమైన కూడళ్లలో పికెట్స్ ఏర్పాటు చేసుకొని వాహన తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు.పోలీస్ శాఖ ఆదేశాలను పెడచెవిన పెట్టి చట్టాన్ని ఉల్లంఘించి వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదని,అటువంటి వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ముఖ్యంగా యువతపై కేసులు నమోద్కైతే భవిష్యత్‌లో ప్రభుత్వ,ప్రవేటు ఉద్యోగాలలో చేరాలంటే ఇబ్బందులు ఎదురవుతాయని గ్రహించాలన్నారు.యువత చట్టాన్ని ఉల్లంఘించి నమోద్కైన కేసులతో నూతన సంవత్సరంలో అడుగు పెడతారో (లేదా) నూతన సంతోషంతో కొత్తగా ఎంచుకున్న ఆశయాలను ఛేదించాలనే లక్ష్యంతో అడుగుపెడతారో అనేది దృష్టిలో ఉంచుకొని వేడుకలు నిర్వహించుకోవాలని సూచించారు.ప్రజలందరూ పోలీసు శాఖకు సహకరిస్తూ ప్రశాంత వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలను జరుపుకోవాలని ఎస్పీ తెలిపారు.

